
Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(1), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

# కథా సాహితి కథలు – రాయలసీమ రైతు సమస్యలు విశ్లేషణ

**డా. లెంక సత్యనారాయణ,**
అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు,
కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి),
హనుమకొండ, తెలంగాణ – 506 001.
సెల్ నెం. 9989732382

**కథాసాహితి పరిచయం:** కథా సాహితి కథా వార్షిక సంకలనాల ప్రచురణ సంస్థ. చేకూరి రామారావు. హరి పురుషోత్తమరావు, హైదరాబాద్ బుక్‌ట్రస్ట్ కథా వార్షిక సంకలనాల వెలువడానికి ప్రధాన (భూమికలు) కారకులు. సాహితీ పిపాసకలిగిన ప్రజా సాహితి పత్రికా సంపాదకుడుగా పనిచేసి, కథా సాహిత్య వృద్ధికి కంకణబద్ధుడైన వాసిరెడ్డి నవీన్, కేంద్రసాహిత్య అవార్డు గ్రహీత, సుప్రసిద్ధ కథారచయిత, సాహిత్య కృషీ వలుడైన పాపినేని శివశంకర్ కథా సాహితి వార్షిక సంకలనాలకు ప్రధాన సంపాదకులు. 1990లో ప్రారంభమైన కథా సాహితి వారి వార్షిక సంకలనాలు ప్రతి సంవత్సరం అవిచ్ఛిన్నంగా కొనసాగుతున్నవి. కథా సాహితి కథా వార్షిక సంకలనాల ముద్రణా సంస్థ. వాసిరెడ్డి నవీన్ చేత 1990లో స్థాపించబడింది. ఇప్పటి వరకు 33 సంకలనాలు వచ్చాయి. కథా రచయిత సంఖ్య 204. కథల సంఖ్య 470. నూతనమైన శైలి, శిల్పాలతో కథా వస్తువుకు సంబంధించిన కొత్తదనం, సమకాలీనమైన సమస్యలను, విస్మృత వర్గాల జీవిత చిత్రణను వాళ్ల యాసభాషలో చెప్పడం ఈ కథా సంకలనాల ప్రత్యేక కథ.

**ఉపోద్ఘాతం:** భారతదేశం వ్యవసాయాధారిత దేశం. నూటికి అరవైశాతం వ్యవసాయం మీద ఆధారపడి బతుకుతున్న వాళ్ళే. వ్యవసాయం నుండే జాతీయాదాయానికి అధిక రాబడి వస్తుంది. ఈ వ్యవసాయానికి వెన్నముక రైతు. రైతు లేకపోతే వ్యవసాయం లేదు. వ్యవసాయం లేకపోతే భారతదేశం లాంటి వ్యవసాయాధారిత వర్తమాన అభివృద్ధి దేశాలు తమ మనుగడ సాధించలేవు. అందుకే పలు దేశాల్లో రైతుకున్న ఆదరణ మరే మనిషికి లేదు. మలేషియా, మారిషస్, బ్రెజిల్, చైనా లాంటి దేశాలు రైతులను ఎన్నో రకాలుగా ప్రోత్సహిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం ఆదేశాలు వ్యవసాయాధారిత దేశాలు కావడం.

**1. రంకె కథ ఇతివృత్త వైవిధ్యం:**

ఈ కథా రచయిత బండి నారాయణస్వామి. ఈ కథ 2009 ఏప్రిల్ 12 నుండి 19 వరకు ఆదివారం వార్తా దినపత్రికలో ప్రచురించబడింది. కథాసాహితి వారి కథల సంకలనం 'కథ 2009'లో ముద్రించబడింది.

వరదప్ప రాయలసీమ రైతు. వరదప్ప నాలుగు ఎకరాల భూమికి ఏటి నీరు ఆధారంకాగా ఏరు ఎండినపుడు పంట పోలంలో అప్పుచేసి బోరు వేయించి అప్పు తీర్చలేక ఆత్మహత్య చేసుకోగా దేవదూతలు దేవదేవుడు వద్దకు తీసుకెళ్లగా, దేవదేవుడు శిక్షించకుండా భూమ్మీదగకు గాలి రూపంలో పంపగా, తన భార్య రెండవ ఎద్దుగా మారిన విషయం చూసి ఆ తరువాత భూమాత ఋణం తీర్చుకోడానికి తన ఇండిలో కోడెదూడగా పుడతాడు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(1), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

**ఇత్తివృత్త విశ్లేషణ:**

కథా రచయిత బండి నారాయణ స్వామి ఈ కథలో అనంతపురం రైతుల ఆత్మహత్యల విషయం ప్రస్తావించారు. **రైతుల ఆత్మహత్యలు రైతు సమస్యలకు పరిష్కారం కావు.** రైతు మరణించిన తరువాత ఆ రైతు కుటుంబం దీనస్థితిని కళ్ళకు కట్టినట్లు చెప్పారు. రైతుల ఆత్మహత్యలు, రైతు కుటుంబాలకు చేసిన నమ్మక ద్రోహమౌతుంది. ఆత్మహత్య చేసుకున్న ఆ రైతు కుటుంబ బాధ్యతలనుండి, వ్యవసాయ భాద్యతలనుండి వైదొలిగి రైతు కుటుంబాన్ని తిరిగి కష్టాల కడలిలోకి నెట్టడమే. కాబట్టి రైతులు ధైర్యం కోల్పోకుండా వారిలో మనోధైర్యాన్ని నింపి, ఆత్మహత్యల నుండి కాపాడవలసిన బాధ్యత నేటి సమాజానికి, ప్రభుత్వాలకు ఉంది. అనంతపురం రైతుల కష్టాలకు ప్రధాన కారణాలు నీటి సమస్య మరియు బోర్లు పంట పోలాల్లో వేయించడానికైన ఖర్చులు.

ఈ కథలో ప్రధాన పాత్ర వరదప్ప. ఇతనిది వ్యవసాయ కుటుంబం. భార్య, కుమారుడు, కుమార్తె వరదప్ప కుటుంబ సభ్యులు. వరదప్ప తండ్రి వ్యవసాయాన్ని వారసత్వంగా ఇచ్చాడు. తండ్రి ఏరు ఎండిపోగా బావి తవ్వించాడు. తన తండ్రి తవ్వించిన బావిలో నీటి చుక్కలేకపోవడంతో 200 అడుగుల బోరు అప్పుచేసి వరదప్ప తీయించగా ఫలితముండదు. వరదప్పకు 20 ఏళ్ళ వయస్సులో తల్లి వ్యవసాయ భూమినమ్మి పట్టణంలో బట్టల వ్యాపారం పెడదమంటే 'మనం రైతులమే పనికి మాలినముండా యాపారస్తులం కాదు' అని తండ్రి అరిచాడు. తెలుగుదేశం గవర్నమెంట్ వచ్చింది. హంద్రీనీవా నీళ్ళు తెస్తుంది. హంద్రీనీవా నీళ్ళ కాలువ మన భూమి పక్కనే ఉంది. సంవత్సరానికి రెండు పంటలు పండుతాయని తండ్రి ఆశపడ్డాడు. రాజకీయ నాయకులు తమ నీటి సమస్యను తీరుస్తారని సీమరైతుల ఆశ. ఆ ఆశ నిరాశగ మిగిలింది తప్ప సత్ఫలితాన్నివ్వలేదు. వరదప్పకు 45 ఏండ్లు. వరదప్ప భార్య వరదప్ప బోరువేయిస్తానన్నప్పుడు వద్దని వారించింది. నాలుగెకరాలు అమ్మి ఆ డబ్బుతో పట్టణంలో ప్లాట్ల వ్యాపారం చేసి లక్షలు సంపాదించవచ్చని చెప్పగా తండ్రిలాగే తన భార్యకు సమాధానం చెప్పాడు. "ఈ కాంగ్రెస్ గవర్నమెంట్‌లో హంద్రీనీవా గ్యారెంటీ ఈ అయిదేండ్లు బోరు ఏపిచ్చుకుని భూమిని కాపాడుకుంటే చాలు ఇంక చూస్కో! నీల్లే నీల్లు మన ఇల్లు బంగారుపొగ ఎగరల్ల"[1] అని సంతోషపడ్డాడు. రైతు భూమిని పంటలు సృషించే ఉత్పత్తి వస్తువుగా భావిస్తాడు కాని, లాభాన్నార్జించే వాణిజ్య వస్తువుగా పరిగణించడు. రైతుల కష్టాలను గుర్తించి వాటిని తీర్చవలసిన బాధ్యత ప్రభుత్వానిది. వరదప్ప తన తండ్రి బ్రతికుండగా తెలుగుదేశం గవర్నమెంట్ హంద్రీనీవా నీళ్ళిస్తుందనుకున్నాడు కాని లాభంలేదు. వరదప్ప హయంలో కాంగ్రెస్ గవర్నమెంట్ హంద్రీనీవా నీళ్ళు తెస్తుందనుకున్నాడు. వరదప్పకు నిరాశ మిగిలింది. ఇక్కడ పార్టీలు మారుతున్నాయి. ప్రభుత్వాలు మారుతున్నాయి. కాని అవి రైతు సమస్యలు తీర్చడంలేదు.

'మమ్ము పీనుగులనుచేసి
ఆడుకొనే శత్రువులు ఇద్దరే ఇద్దరు
ఒకరు కరువురక్కసి
మరొకరు రాజకీయ భూతం' – రఘుబాబు చెప్పిన విషయం.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(1), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

'దిద్దుకోవల్సిన చారిత్రక తప్పిదాలు' అను వ్యాసంలో వి.కె. ప్రభాకర్ గారు పేర్కొన్నారు. రాయలసీమ రైతుల జీవితాలతో ఆడుకొనేవి కరువు, రాజకీయనాయకులని ఆ రాజకీయ నాయకుల స్వార్థం వలన సీమరైతులు మోసపోతున్నారని తెలుస్తుంది. బండి నారాయణ స్వామి రాయలసీమలో నీటి సమస్యకు గల కారణలను ఈ విధంగా విశదీకరించారు. "రాయలసీమ ముఠా నాయకులకు రాయలసీమ నీటి హక్కులు గురించి మాట్లాడడం ఇష్టం ఉండదు. సీమకు నీళ్ళు వస్తే పంటలు పండితే ప్రజలకు పనులు దొరికితే, ఇక తమ మాటవినే వారుండరు. తమ కింద అగ్గువరేటుకు పని చేసే కిరాయి సైనికులు దొరకరు. తాగునీరు సాగునీరు ప్రజల హక్కుకాకుండా, రాజకీయ నాయకుల బలాబలాలకు సంబందించిన సమస్యగా మారిపోవడం రాయలసీమ భూస్వామ్య వ్యవస్థకు పరాకాష్ఠ. భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోయిన అనంతపురం పరిస్థితి ఇప్పటికీ దారుణంగా ఉంటే పదహైదేళ్ల తరువాత ఎలా ఉంటుందో ఊహించుకుంటే మరింత భయంకరంగా ఉంటుంది[2].

వరదప్ప పంటపొలంలో వేసిన బోర్లు ఫలితంగా అప్పులుపాలై ఆత్మహత్య చేసుకుంటాడు. దేవదూతలు వరదప్పను దేవదేవుని వద్దకు తీసుకెళ్తారు. వరదప్ప భూమికి పూర్తికాలం సేవ చెయ్యకుండా పారిపోయి వచ్చి తను మోయవలసిన బాధ్యతను, సంసార బరువును భార్యమీద నెట్టి పురుగుల మందు తాగి వ్యవసాయం నుండి విముక్తి పొందాలనుకున్నాడని దేవదూతలు చెప్పారు. రైతు ఆత్మహత్య అతని సమస్యకు పరిష్కారం గాదని అతడు బాధ్యతల నుండి తప్పించుకొవడమేనని తెలుస్తుంది. "నన్ను ఆకాశం మోసంచేసింది. సరే ఆకాశానికి నేను ఓటేయలేదుకదా! వ్యవసాయం మార్కెట్టు మోసం చేసింది. సరే! వ్యాపారస్తులకు నేను ఓటువేయలేదు కదా! మరి దేవా నాతో ఓట్లేయించుకొన్న రాజకీయనాయకులు కూడా నన్ను మోసం చెయ్యొచ్చా?"[3] అని వరదప్ప దేవదేవుని ప్రశ్నించాడు. రైతులను మోసం చేసింది ఆకాశం, వ్యవసాయ మార్కెట్ వాటికి రైతు ఓటెయ్యలేదు. కానీ ఓటు వేసే రాజకీయ నాయకులే సీమ రైతులను మోసగిస్తున్నారని చెప్పబడింది.

**2. సేద్దెగాడు కథ ఇతివృత్త వైవిధ్యం:**

ఈ కథా రచయిత సన్నపురెడ్డి వెంకట రామిరెడ్డి. ఈ కథ 2016 అక్టోబర్ 9న ఆదివారం ఆంధ్రజ్యోతిలో ప్రచురించబడింది. కథాసాహితి వారి కథల సంకలనం 'కథ 2016'లో ముద్రించబడింది.

నరసన్న కొడుకు ఓబులేసు. మంచి సేద్దెగాడు. కరువు తాండవించిన కాడెద్దులును అమ్మకుండా వాటితో వ్యవసాయం చేస్తాడు. ఓబులేసు కష్టజీవి. వ్యవసాయ పనులు తప్ప ఎటువంటి చెడ్డ వ్యసనాలులేవు. మంచి సేద్యగాడు కావడం వలన ఎవరు పిల్లనివ్వడం లేదు. దానికి కారణాలు ఓబులేసుకు నాగరికత లేదని, ఎవరైనా పిల్లనిస్తే ఆ ఆడపిల్ల కూడా జీవితాంతం ఓబులేసులా కష్టపడి పొలం పనులు చెయ్యవలసివస్తుందని, ఓబులేసుకు పెండ్లి చెయ్యడం నరసయ్యకు పెద్ద సమస్యగా మారింది. చివరకు నరసన్న ఎద్దులును తన దగ్గర గల పొట్టేల్లను అమ్మి ఆ డబ్బుతో కొడుకు ఓబులేసును బెంగుళూరు పంపుతాడు. ఓబులేసుకు పేయింగ్‌గెస్ట్ హాస్టల్లో పని కుదిరింది.

**ఇత్తివృత్త విశ్లేషణ:**

కథా రచయిత సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి **వ్యవసాయం చేసుకొని బ్రతికే సేద్యగాని సమస్యను**

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(1), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

**కొత్తకోణంలో ఆవిష్కరించారు. కొత్తది ఎందుకంటే ప్రకృతి మోసగించగా రైతు నష్టపోతున్నాడు. సమాజం మోసగించగా ఇపుడు రైతు తన జీవితాన్ని కోల్పోతున్నాడు.** రైతు అంటేనే శ్రమజీవి. శ్రమైకజీవన సౌందర్యం రైతు జీవితంలో ఉంటుందని అర్థం. రైతు కుటుంబంలో జన్మించి కష్టపడి పనిచేసిన యువకునికి పెండ్లికి పిల్ల నివ్వకపోవడం ఎంతైనా విచారించ దగ్గ అంశమే. మారుతున్న సమాజం వ్యవసాయాన్ని, శ్రమను లాభనష్టాలతో సరిపోల్చుకుంటుంది. అందరూ సుఖంగా జీవించడానికి అలవాటు పడుతున్నారుకాని ఎవరూ కష్టపడి పనిచేయడానికి ఇష్టపడడం లేదు. అందరూ ఉద్యోగులై సుఖపడితే మనిషికి జీవనాధారమైన వ్యవసాయం చేసేదెవరు? అన్న ప్రశ్న కలుగుతుంది.

ఈ కథలో ప్రధాన పాత్రలు నర్సన్న, కొడుకు ఓబులేసు. నర్సన్న అన్న దుబ్బెంగటన్న. నర్సయ్యది అచ్చమైన రైతు కుటుంబం. వారికి బయట ప్రపంచంతో సంబంధం లేదు. పొలం, పైరు వారి ప్రపంచం. వ్యవసాయ కూలీల పై ఆధాపడకుండా పొద్దంతా శ్రమ చేసి తమ వ్యవసాయ పనిని పూర్తి చేసుకుంటారు. అంటే నర్సయ్యది అంకిత భావం గల రైతు కుటుంబమని అర్థం. కరువు రావడంవలన అందరూ పశు వులను అమ్ముకోగా ఓబులేసు తన ఎడ్లను అమ్మలేదు. తన ఎద్దులను సొంత మనుషులుగా ప్రేమతో చూసుకుంటాడు. దీంతో రైతుకు పశువులపై గల ప్రేమ మనకు స్పష్టమౌతుంది. నేటి సమాజంలో యువత అనేక చెడు వ్యసనాలతో నాశనమౌతుంటే దానికి భిన్నంగా ఓబులేసుకు ఎటువంటి చెడ్డవ్యసనం లేదు. ఓబులేసు మంచి సేద్యగాడు. నాగరికత చిహ్నాలు అతనిలో లేవని అతని శ్రమైక జీవితాన్ని సమాజం చిన్న చూపు చూస్తుంది. ఓబులేసుకు పెళ్ళి సంబంధం కుదరడం చాలా కష్టమైంది. ఎన్నో సంబంధాలు పెళ్ళివరకు వచ్చి తప్పిపోయినవి. దానికి కారణం ఓబులేసు మంచి సేద్యగాడు కావడం. “ఒక్కో సంబంధము తప్పిపోయినపుడల్లా నాగరికతకు చిహ్నాలుగా భావించే వస్తువులు ఒక్కోటీ అమరుతున్నాయి. ఓబులేసు ఒంటిమీదా ఇంటిలోపల”[3] పొలం, ఇల్లు తప్ప లోకం తెలియకుండా పెంచడం తన తప్పేమోనని నర్సన్న బాధపడ్డాడు. సెల్‌ఫోన్, టీషర్టు, మోటర్ సైకిల్ ఎన్ని వచ్చి చేరినా ఓబులేసు తాను సేద్యగాడినని మరవడంలేదు.

ఓబులేసుకు అతికష్టం మీద పెద్దమనుషులు కొన్ని అబద్ధాలాడి పెళ్ళి సంబంధం కుదిర్చారు. అంటే పొలం పనులు పని మనుషులతో చేయించుకుంటారు, ఇంటి ఆడవాళ్ళని గడప దాటనివ్వరు అని చెప్పారు. చివరలో పెళ్ళి సంబంధీకులకు దుబ్బెంగటన్న ఓబులేసు పని తనాన్ని, సేద్యగానితనాన్ని వివరించి చెప్పగా ఆ సంబంధం తప్పిపోయింది. పిల్లోడు తాగుబోతు, తిరగుబోతు,సెడ్డనా కొడుకని చెప్పలేదు. మావోడు గొర్రుతోలితే ‘ఈనెచీల్చినట్లు సాల్లుకనపడతాయని అయ్యవారు రూళ్ల కర్రతో గీతలు గీసినట్లుంటాయని’ చెప్పాడు. అందుకే ఆ సంబంధం తప్పిపోయింది. చివరకు తమ్ముడుతో అన్న పిడిగుద్దులు తింటాడు. నేటి సమాజంలో రైతు కుటుంబంలో పుట్టిన చాలా మంది యువకులకు పొలం పనులంటే ఏమిటో తెలియదు. పొలం ముఖమే చూడరు. అదే నాగరికతగా పెరుగుతున్నారు. వ్యవసాయం నుంచి యువతరం నిష్క్రమిస్తోందనడానికి చాలా సాక్ష్యాలున్నాయి. పట్టణాలకు దగ్గరగా ఉండి వ్యవసాయ ఉత్పాదక తక్కువగా ఉన్న గ్రామాలనుంచి బండిమీద నాలుగు కూరగాయలు పెట్టుకొని వాటిని అమ్ముకొని బ్రతుకుతున్న వాళ్ళకు పిల్లనిస్తున్నారు కాని నిజమైన రైతు బిడ్డకు పిల్లనివ్వడం లేదు. “బండి మీద నాలుగు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(1), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

కూరగాయలు పెట్టుకొని అమ్ముకొనే వానికయినా పిల్లనిస్చాండరు. గుడ్డలమూట సైకిల్ మీద కట్టుకొని ఊరూరా తిరిగే వానికయినా, యిండ్లిండ్లూ తిరిగిపాలు పోయించుకొని టౌన్లో అమ్ముకొనే వానికయినా సరే. పెండ్లాన్ని గడపమాను దాటనీకుండా సాకుతాడని పిల్లనిస్చాండరుగానీ అవన్నీ పండించే రైతు తనతో బాటు పెండ్లాన్ని గూడా అలివిగాని కష్టపెట్టి పన్జేయిస్చాడనిగాదు సేద్దెగానికి పిల్లనియ్యంది"[4] ఆడపిల్లలను కన్నతల్లిదండ్రుల స్వార్థం ఇందులో కనబడుతుంది. చేసిన పని విలువని గమనించడం లేదు. శ్రమ విలువను పరిగణించడం లేదు. తమ కూతుళ్ల వివాహానంతరం గడపదాటకుండా సుఖపడితే చాలని నేటి సమాజంలో ఆడపిల్లల తల్లిదండ్రులు భావిస్తున్నారు. అంటే 'శ్రమకు దూరం కావడమే నాగరికత' అన్న భావజాలం ప్రజల్లో వ్యాపించింది. నర్సన్న తన జత ఎద్దులను పొట్టేల్లును అమ్మి కొడుకును బెంగుళూరులో గల పేయింగ్ గెస్ట్ పేరుతో నడపబడే హాస్టల్‌లో పనిచేయడానికి పంపించాడు. ఓబులేసు బతకలేక బెంగుళూరు వెళ్ళడం లేదు. పెళ్లికాకపోవడం వలన వెళ్తున్నాడు. కష్టం చేతకాక వెళ్ళడం లేదు. పెళ్లాన్ని కష్టపెట్టకుండా పెంచగలననే భరోసాను ఇచ్చేందుకు వెళ్తున్నాడు. ఆడపిల్లలని సోమరులుగా పెంచడం నాగరికతగా భావించే తల్లిదండ్రుల కొరకు వెళ్తున్నాడు.

**3. ఇత్తనాల చెనిక్కాయలు వలుస్తూ కథ ఇతివృత్త వైవిధ్యం:**

ఈ కథా రచయిత్రి ఎండపల్లి భారతి. ఈ కథ తెలుగు వెలుగు మాసపత్రికలో 2019 నవంబరులో అచ్చయింది. కథాసాహితి వారి కథల సంకలనం 'కథ 2019'లో ముద్రించబడింది.

ఇది ఉత్తమ పురుష కథనం. ప్రధాన కథకుల పేర్లు చెప్పలేదు. ముఖ్యపాత్ర మొగుడు ఉదయాన్నే భూమిపాసు బుక్కులు తీసుకొని ఇత్తనాల చెనిక్కాయలకు వెళ్ళాడు. తిరిగొచ్చేటప్పటికి ఆలస్యమైంది. కారణమేమంటే అంతా రాజకీయమే నంటున్నాడు. మొగుడుతెచ్చిన చెనిక్కాయల మూటవిప్పి పిన్నమ్మ ఇంటి దగ్గర మరికొందరు ఆడవాళ్లు కలిసి ఇత్తనాల చెనిక్కాయలు ముచ్చట్లాడుకుంటూ వొలుస్తారు. పాపులమ్మ బోర్లు వలన, ఏర్లోగల ఇసుక తోడడం వలన భూగర్భ జలాలు అడుగంటాయని చెబుతుంది. ఉచిత కరెంటు ఈ భూగర్భ జలాలు ఇంకడానికి కారణమంటుంది. ఇటువంటిదే మా అవ్వ ఒక కథ చెప్పిందని ఉప్పు అమ్మేవాడి కథను ప్రధాన చెబుతుంది.

**ఇత్తివృత్త విశ్లేషణ:**

ఈ కథా రచయిత్రి ఎండపల్లి భారతి. ఈమె చక్కని సామాజిక అవగాహనతో ప్రభుత్వం ప్రజలకందించే ఉచిత పథకాలకు కథలో అంతర్భాగంగా వేరొక కథ చెప్పారు. ఈ కథలో సీమలో వేరు శెనగ రైతుల సమస్యలను చక్కగా వివరించారు. వేరుశెనగ పంటను పండించే రైతుల ప్రధాన సమస్య వేరుశేనగ విత్తనాలు రైతులకు సకాలంలో లభించకపోవడం. ప్రభుత్వమే వేరుశెనగ విత్తనాలను రైతులకు ఇస్తున్నప్పటికీ అందులో గల రాజకీయాలు, సామాన్యులకు సమయానికి వేరుశెనగ విత్తనాలు అందకపోవడం ప్రధాన సమస్య. **వర్షాభావం, పొలాల్లో బోర్లు ఎండిపోవడం, భూగర్భజలాలు అడుగంటడం మొదలైనవి నీటి సమస్యలు. రైతులకు గవర్నమెంటు ఇస్తున్న ఉచిత కరెంటు మొదలైన ప్రభుత్వ పథకాలకు ప్రతీకగా,** గాడిదపై ఉప్పమ్ముకున్నవాడికి రాజు ఏనుగును బహుకరించడం వంటిదని చమత్కరించారు. **ప్రజలకు ఉచిత పథకాలవలన లాభాలకంటే నష్టాలెక్కువ అని నిగూఢంగా చెప్పిరి.**

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(1), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ఈ కథలో ప్రధాన పాత్ర పేరు రచయిత్రి చెప్పలేదు. అది ఒక స్త్రీ పాత్ర. అలాగే ప్రధాన పాత్ర భర్త పేరు కూడా చెప్పలేదు. గ్రామీణ వాతవరణంలో విత్తనాల శెనక్కాయలు వలిచేటప్పుడు పదిమంది ఆడవాళ్ళు అక్కడకు చేరి పదివిషయాలు చర్చించుకుంటారు. ఈ చర్చలో అనేక అంశాలు బయటకు వస్తాయి. ఇందులో వేరుశెనగ పండించే రైతుల సమస్యలు, ప్రభుత్వ ఉచిత పథకాల తీరు, ప్రకృతి రైతుతో దోబూచులాడటం చర్చించుకుంటున్నారు. ఇది ఉత్తమ పురుష కథనం. ముఖ్యపాత్ర మొగుడు ఉదయాన్నే భూమి పాసుబుక్కు తీసుకొని విత్తనాల శెనక్కాయలకు వెళ్ళి సాయంకాలం ఆరింటికి వచ్చాడు. ఎందుకు ఆలస్యమైందని అడిగితే "పోమ్మేసామి! ఏడికిబోయినా రాజకీయం. ఒక మైలు దూరంలో నిలబడినారు జనాలు. తెలిసినోళ్లకి పలుకుబడి కలిగినోల్లకి ముందుగా ఇచ్చేస్తారు మనట్లా నోరులేనోళ్లకి మన టైం బాగుంటే మూట చేతికొస్తుంది లేదంటే నాలుగు దినాలు తిరగాల్సిందే"[5] అని అన్నాడు. ఒకప్పుడు రైతు పంట పండినపుడే మరళా పంట కొరకు విత్తనాలను దాచుకొనేవాడు. ఇపుడు పండిన పంటను అమ్ముకొని విత్తనాలకు నానాపాట్లు పడుతున్నాడు. ముఖ్యంగా రాయలసీమ రైతులు వర్షాకాలం ప్రారంభంలో విత్తనాల శెనక్కాయల కొరకు పోరాటమే చెయ్యాలి. ప్రభుత్వం సబ్సిడీకి సరఫరా చేసే ఈ విత్తనాల శెనక్కాయల్లో కూడా రాజకీయ పలుకుబడి గల రైతులకు అగ్రతాంబూలం. సామన్య రైతుల వెతలు ప్రభుత్వానికి పట్టవు. సామాన్య రైతులకు ఒక్కోసారి సీజనలో వేరుశెనగ విత్తనాలు దొరకకపోవచ్చు. భూగర్భ జలాలు ఇంకిపోడానికి ఇసుక తోడడం, ఉచిత కరెంటుతో కూడిన బోర్లు కారణం.

ఉచితం గూర్చి ముఖ్యపాత్ర తన అవ్వ చెప్పిన కథను చెబుతుంది. ఉప్పును అమ్మే వ్యాపారి గాడిదల మీద ఉప్పుబస్తాలు వేసి పొరుగూళ్లకు వెళ్ళి ఉదయం నుండి భోజనం సమయం వరకు ఉప్పమ్మి ఆ తరువాత గాడిదలను మేపుకుంటుంటాడు. ఆ దేశపు రాజు మారువేషంలో తిరుగుతూ ఉప్పమ్మే వాని కష్టాన్ని చూస్తాడు. రాజు బాగా ఆలోచించి ఉప్పమ్మే వానికి ఏదైనా సాయంచెయ్యాలి, నేను చేసిన సాయం జీవితంలో మర్చిపోగూడదని ఆలోచిస్తాడు. ఉప్పమ్మే వాడికి ఎక్కువ సమయం గాడిదలు మేపడానికి పడుతుంది. కాబట్టి మంచి ఏనుగు నివ్వాలని నిర్ణయించుకొని ఏనుగునిస్తాడు. ఉప్పమ్మే వాడు సంతోషంగా ఏనుగు పై ఉప్పు బస్తాలు వేసి అమ్మకానికి వెళ్లగా ఏనుగు అరిచిన అరుపుకు ఊరంతా బయపడుతుంది. ఎవరూ ఉప్పును కొనరు. ఉప్పమ్మేవాడు ఇంతకు ముందు సంపాదించిన ధనాన్ని ఏనుగును మేపడానికి వినియోగిస్తాడు. ఉప్పు వ్యాపారంలేదు. ఏనుగును మేపడానికి ఇల్లు వాకిలి అమ్ముకుంటాడు. చివరకు గుడిమెట్ల దగ్గర బిక్షమెత్తుకుంటాడు. ఒక రోజు రాజు గుడిమెట్ల దగ్గర అడుక్కుంటున్న ఉప్పు వ్యాపారిని ఏంజరిగిందని అడగ్గా తనవృత్తాంత చెబుతాడు. 'నేను ఏమిసాయం చేసుంటే నువ్వు బాగా బతికుందవు' అని రాజు అడగ్గా ఆ ఉప్పోడు నా దగ్గర సేరు ఉప్పు కొనుక్కుంటే సరిపోను నాకు ఈ పరిస్థితి వచ్చేది కాదు. నేనైనా నీ కంటబడకుంటే బాగుండని చెప్పాడు. రాజు ఉచితంగా ఏనుగును ఉప్పోడికిచ్చి అతని బతుకును తలక్రిందులుగా చేసాడు. అంటే బాగా బ్రతికే ఉప్పోన్ని బికారిగా మార్చాడు. అలాగే ఉచిత కరెంటు మొదలై ప్రభుత్వ ఉచిత పథకాలు ప్రజలకు నష్టమే తప్ప లాభంకాదని దీనర్థం. ఇది వేరుశెనగ పండించే రైతుల దుస్థితి.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(1), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

**4. లోపలి చొక్కా కథ ఇతివృత్త వైవిధ్యం:**

ఈ కథా రచయిత పేరు సన్నపు రెడ్డి వెంకటరామిరెడ్డి. ఈ కథ తానా సావనీర్ తెలుగు పలుకులో 2019 జూలైలో ప్రచురించబడింది. కథాసాహితి వారి కథల సంకలనం 'కథ 2019'లో ముద్రించబడింది.

రామయ్యది ఒక రైతు కుటుంబం రామయ్య కొడుకు రామయ్యకు ఎదురు తిరుగుతాడు. వ్యసనాలకు బానిసౌతాడు. కొడుకు తన మాట వినకుండా చెడిపోతున్నాడన్న దిగులుతో రామయ్య తన ఊరు విడిచివెళ్ళాలనుకుంటాడు. మాసిన చొక్కా పంచి మీద ఉతికిన పంచి చొక్కా వేసి పొలానికి వెళ్తున్నానని చెప్పి ఊరు విడిచి వెళ్ళి విభిన్న కారణాల వలన తిరిగి ఇంటికి చేరుతాడు.

**ఇతివృత్త విశ్లేషణ:**

భారతదేశానికి పట్టుగొమ్మలు పల్లెటూర్లు. రైతు జీవనానికి కేంద్ర బిందువులు ఈ పల్లె ప్రాంతాలు. సామాజిక మార్పుల్లో భాగంగా నేడు పల్లెల్లో కూడా చాలా మార్పులు వచ్చాయి. రైతుకు ప్రకృతి, పశు సంపద, పాడిపంటలుతో విడదీయరాని సంబంధముంటుంది. ప్రపంచీకరణ ఫలితంగా పల్లెల్లోకి రకరకాల విలాస వస్తువులు, వ్యసనాలు, చొచ్చుకొచ్చాయి. పంటల విషయంలో కూడా పెనుమార్పులు వచ్చాయి. మానవసంబంధాలలో కూడా మార్పులు తెచ్చాయి. కృత్రిమమైన మార్పులు ఎన్ని వచ్చినప్పటికీ అచ్చమైన రైతు తనంలో, రైతు తత్త్వంలో ఎటువంటి మార్పురాదని ఈ కథ మనకు చెబుతుంది. **ఈ కథ ప్రపంచీకరణను, ఆధునిక నాగరికతను జీర్ణించుకోలేని అమాయకుడైన ఒక రైతు మానసిక వ్యధ.** అతని కుటుంబం సంసారజీవితం ఎలా ఉంటుందో నిరూపిస్తుంది. ఈ కథలో గ్రామీణ వాతావరణం చక్కగా చిత్రించబడింది. ఈ కథలో ప్రధాన పాత్ర రామయ్య అనే రైతు. 'వీధుల్లో పోరంబోకుగా తిరిగే బదులు పొద్దున్నే పొలాల దిక్కు వచ్చి కయ్యో, కాలవో, చెట్టో, గెట్టో చూసికొని పోవచ్చుగదా!' అని కొడుకుతో రామయ్య అనగా అప్పటి నుండి కొడుకు ఎదురు తిరుగుతాడు. వీధుల్లో తిరక్కుండా పొలంలో ఉండడం రైతు పద్ధతి. కొడుకు తిండిగింజలను పండించకుండా లక్షలు పెట్టుబడి పెట్టి పసుపు పంట సాగు చేస్తున్నాడు. త్రాగుడు, తిండి గింజలైన సంప్రదాయ పంటల స్థానంలో ఖరీదైన వాణిజ్య పంటలు రావడము ప్రపంచీకరణ ఫలితమే.

రామయ్య కొడుకు ఎదురుతిరగడం, కుటుంబ బాధ్యతలను విస్మరించడం వలన ఊరు వదలి వెళ్లాలనుకున్నాడు. మాసిన చొక్కా మీద ఉతికిన చొక్కా, మాసిన పంచె మీద ఉతికిన పంచె కట్టుకున్నాడు. పింఛనుకార్డు, ఆధార్‌కార్డు, భూమి పాసుబుక్కు తనజేబులో పెట్టుకున్నాడు. ఉన్న భూమిని అమ్మి కుటుంబానికి ఏ ఆధారం లేకుండా కొడుకు చేస్తాడేమోనని రామయ్య భయం. "పుట్టింది మొదలు ఈ మట్టిలోనే పెరిగి నాగటి చాళ్ళలో ఆడుకొని, గొర్రెమీద కూచుని, ఎద్దుల గిట్టల వెనుక అడుగులేసి, జడిగాల మీద పిడికిళు ్ల మోపి, పైరు మధ్య తిరిగి, ధాన్యపు కళ్లాల్లో దొర్లాడి, పశువులు పక్షుల సావాసంగా రేయింబవళ్లు యీ మట్టిలోనే బతికిన తను దాన్ని వదిలిపోవాలంటే ఒక భంగిన మనస్సు తెగిరాలేదు. నాలుగు చెంబుల నీటితో ఒంటి మీద మట్టిని కడుక్కున్నంత సులభంకాదు గాదా పొలంతో అనుబంధం తెంచుకోవడం! ఆ మట్టి నరనరాల్లో పేరుకుపోయి వుంటుంది"[6]. ఇందులో అచ్చమైన రైతుజీవిత చక్రాన్ని, రైతుతత్త్వాని చక్కగా చెప్పడం జరిగింది. రైతు తన రైతు బంధనం నుండి రైతుతత్త్వం నుండి వైదొలగడం అంతసులభంకాదు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(1), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

రామయ్య బయలుదేరి కాలి దారి వెంబడి నడుస్తున్నాడు. చేల దగ్గరికి వెళ్ళినట్లు చేస్తున్నాడు. ఏదో బస్కెక్కి దూరంగా వెళ్ళాలని అనుకుంటున్నాడు. 'లోపలిచొక్కా లోంచి ఏదో ఊపముల్లులాంటిది గుచ్చుకొంటుంది. పై చొక్కా విప్పితేగాని దాన్ని తొలగించలేడు' లోపలి చొక్కా రైతుతనం. బయటి చొక్కా కొత్తగా కలిగిన బాహ్య ప్రపంచపు ఆలోచన. చేలగట్ల దగ్గర, చేలు దగ్గర నీటి కొసం పోరాటం చేసాడు. ఇపుడు రామయ్య లేకపోతే ఆ పంటపొలం అన్యాక్రాంతమౌతుందని భయపడుతున్నాడు. త్రోవలో గొల్లోల్ల గురవప్పతో మబ్బుచేసిన గొర్రెకు వైద్యం చెయ్యమన్నాడు. రామయ్యను చూసిన గురవప్పకు కొంత సందేహమొచ్చింది. పల్లెజీవితాలలో ఒకరి రహస్యాలు మరొకరికి తెలియకుండా వుండవుకాదా! త్రోవలోనే ఏసెబు కన్పించి నారుకయ్యల నిండా నీళ్ళున్నయని చెప్పాడు. వ్యవసాయంలో ఏ చిన్న పొరపాటు జరగనివ్వడు రామయ్య. తాను ఊరు విడిచివెళ్తున్నట్లు వీళ్ళంతా పసిగడితే తన రైతుదనానికి అవమానం. ఎద్దుగుర్తుకు రాగా ఇపుడు ఆ ఎద్దు పడుతున్న కష్టం తన కళ్ళముందు ప్రత్యక్షమైంది. అనుకువతో వ్యవసాయంలో సహాయపడిన తన ఎద్దు పై మొత్తం భారమేసి పొలందున్నతున్నాడు సుబ్బారెడ్డి. ఎద్దుతో అనుబంధం మరువలేనిది, విడువలేదని. ఎద్దు ప్రాణం తీస్తున్నావు, కాపోనివా కసాయోనివా అని సుబ్బారెడ్డిని గర్జించాడు. ప్రస్తుతం మనవడు గుర్తుకొచ్చాడు. పొలం వాసనలు, ఇంటి వాసనలు, బర్రె, గొర్రె, ఎద్దు, కోళ్ల వాసనలు లోపలి చొక్కాను అంటిపెట్టుకున్నాయి. కుటుంబాన్ని చక్కదిద్దే తెలివి తన కొడుక్కు లేదని తెలుసు. మనవడు కాలి గాయంతో స్కూలు బస్సు దిగగా ఆ మనవడుతోనే తిరుగు ప్రయాణమయ్యాడు. రామయ్య గొప్పరైతు. రైతు తనాన్ని తన జీవితాంతము విడువలేడు.

ఈ విధంగా కథాసాహితి సంస్థ ప్రచురించే "కథ" అనే కథల సంకలనాలలో కథల రచయితలు రాయలసీమ రైతు సమస్యలు విశ్లేషించి వాటికి సరైన పరిష్కార మార్గం చూపించిరి. రైతు ఆత్మహత్యలు రైతు సమస్యలకు పరిష్కారం కాదు. ప్రభుత్వం నేటి సమాజం రైతుకు అండగా నిలవాలి. నాగరికత అంటే శ్రమకు దూరం కావడం కాదు శ్రమను నమ్ముకుని జీవించడమేనని, ఉచిత కరెంట్ వంటి ఉచిత పథకాల వలన రైతులకు లాభం కంటే నష్టమే ఎక్కువని, ప్రస్తుత ప్రపంచీకరణ నేపథ్యంలో రైతుతత్వాన్ని రైతు కోల్పోతున్నాడని సమాజానికి పిడికెడు అన్నం పెట్టి జాతీయ ఆదాయంలో సింహభాగం అందించే రైతులను ప్రభుత్వం అదుకోవాలని ఆయా కథా రచయితలు సూచించిరి.

**ఉపయుక్త గ్రంథాలు:**

1. పాతికేళ్ల కథ 1990 – 2014', మనసు ఫౌండేషన్, వాల్యుం-2, పుట 637.
2. బండి నారాయణస్వామి, 'రాయలసీమ సమాజం-సాహిత్యం', పుట:49, 50, 58.
3. 'పాతికేళ్ల కథ 1990 – 2014', మనసు ఫౌండేషన్, వాల్యుం-2, పుట:632
4. కథాసాహితి కథల సంకలనం, 'కథ 2016', పుట :140.
5. కథాసాహితి కథల సంకలనం, 'కథ 2019', పుట :198.
6. కథాసాహితి కథల సంకలనం, 'కథ 2019', పుట :118.
7. కె.కె. రంగనాథాచార్యులు, "ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు".
8. పోరంకి దక్షిణామూర్తి, "తెలుగు కథానిక వ్యాసం".